ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న డా.కురువ విజయ్‌కుమార్

గద్వాల (ప్రతినిధి),ఫిబ్రవరి 17 (ఆంధ్రప్రభ) : జిల్లా కేంద్రంలో ఘనంగా తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మ దిన వేడుకలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలమేరకు.. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు,పౌష్టిక ఆహారపదార్థాలను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.కురువ విజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. 14సం॥లు తెలంగాణ కోసం చావు నోట్లో తల పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప పోరాట యోధుడు కెసిఆర్ తెచ్చిన తెలంగాణను 10 సంవత్సరాలు అద్భుతంగా పరిపా లించి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టిన నాయకుడు కెసిఆర్ అని అన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, అంబెడ్కర్ సచివాలయం,125 అడుగుల అంబెడ్కర్ విగ్రహాన్ని పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే రోల్ మాడల్ గా నిలిపాడు కెసిఆర్ అని అన్నారు. అడ్డగోలు హామీలతో 6 గ్యారెంటీలు,13 అంశాలు, 420 హామీలు ఇచ్చి అడ్డదారి లో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా తెలంగాణ ప్ర జలను నట్టేట ముంచి మోసం చేశారన్నారు. కెసిఆర్ ఆయురా రోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించి తెలంగాణ ప్రజలకు సేవచేయాలని జోగులాంబ అమ్మవారిని, జమ్ములమ్మ అమ్మవారిని వేడుకుంటున్నాను అని విజయకుమార్ అన్నారు. కార్యక్రమములో మంద మల్లికార్జున్, ప్రతాప్ రెడ్డి, రాము, రవి, నర్సింహా, మద్దిలేటి, రాంకుమార్, కృష్ణ కేఆర్ మధు,తిక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ జన్మదినం సందర్భంగా

1000 మొక్కలు నాటిన బీఆర్ఎస్ నాయకులు

గద్వాల (ప్రతినిధి), ఫిబ్రవరి 17 (ఆంధ్రప్రభ) : కెసిఆర్ జన్మదినం పురస్కరించుకొని పార్టీ నాయకులతో కలిసి 1000 మొక్కలను నాటారు మాజీ జడ్పీటీసీ, గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులుబాసు శ్యామల హనుమంతు నాయుడు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా చాలెంజ్ సృష్టికర్త మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ క ుమార్ చేపట్టిన వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా గట్టు మండలం బల్గెర గ్రామంలో ఫారెస్ట్ నందు 1000 మొక్కలు నాటి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రైతు బంధువు, హరిత ప్రేమికుడు కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటి వృక్షార్చన ద్వారా జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేయడం సంతోష కరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధకులు కేసీఆర్ మానస పుత్రిక అయిన హరితహారంతో ఆకుపచ్చ తెలంగాణ గా మార్చడం జరిగిందని తెలిపారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు అంగడి బసవరాజ్, నూర్ పాషా, పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రాము నాయుడు, బాసు గోపాల్, తిమ్మప్ప గౌడ్, బాసు బొజ్జయ్య నాయుడు, రాయపురం వీరేష్, రాజు నాయుడు, కొళాయి భాస్కర్, కంగారు తిమ్మప్ప, సామేలు, నరసింహులు, సిద్దు, రాజు గోపాల్, లోకేష్, రోళ్లి కృష్ణ జంగం రవి, నల్లగట్ల రాముడు, తిమ్మ రెడ్డి, డి.అర్.నాయుడు, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్ సభ్యులు, ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మాజీ జడ్పీటీసీ జిల్లా బిఆర్ఎస్ నాయకులు బాసు శ్యామల హనుమంతు నాయుడు రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో కెసిఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేసి, అన్నదాన కార్యక్ర మాన్ని ప్రారం భించారు. కార్యక్రమంలో వివిధ మం డల,గ్రామాల పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న బీఆర్ఎస్ నాయకులు

మక్తల్ అంబేద్కర్ చౌరస్తాలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

మక్తల్, ఫిబ్రవరి 17 (ఆంధ్రప్రభ) : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలను సోమవారం మక్తల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బిఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కటింగ్ చేసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి. నరసింహ గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు, రాజుల ఆశిరెడ్డి లు మాట్లాడుతూ కెసిఆర్ పది సంవత్సరాల్లో తెలంగాణ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేరసారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరగని పోరాటం చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందని వారు అన్నారు. అలాంటి నాయకుని నాయకత్వంలో మన మందరం పనిచేయడం నిజంగా మన అదృష్టమని వారు తెలిపారు. కార్యక్రమంలో అనుగొండ మాజీ సర్పంచ్ కొత్త కాపు గోవర్ధన్ రెడ్డి, మక్తల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు జగ్గలి రాములు, బిఆర్ఎస్ నాయకులు అన్వర్ హుస్సేన్, తిరుపతయ్య, వెంకటేశ్వర్ రెడ్డి, జూట్ల శంకర్, గుడిగండ్ల కిష్టన్న, అశోక్ కుమార్ గౌడ్ ,అజర్ అలీ, మనన్, సాధిక్, జుట్ల సాగరు, శ్రావణ్ కుమార్, ్ నత్యనారాయణ గౌడ్, నరసింహులు నాయుడు, గుంటి రఘు , ఆంజనేయులు, గోవిందు, అమ్రేష్, కురువ ఎల్లప్ప, కురువ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హరిత ప్రేమికుడు కేసీఆర్‌కు వృక్షార్చనతో జన్మదిన శుభాకాంక్షలు

మొక్క నాటుతున్న ఎమ్మెల్సీ చల్లా, ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ రూరల్, ఫిబ్రవరి 17 (ఆంధ్రప్రభ) : హరిత ప్రేమికుడు, రైతు బాంధవుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భం గా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రె సిడెంట్ కేటీఆర్, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ పిలుపు మేరకు వృక్షార్చనలో భాగంగా సోమవారం అలంపూర్ పట్టణంలోని వాసవి సత్రంలోని ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటి కెసిఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ చల్లావెంకట్రామి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకులు కేసీఆర్ మానస పుత్రిక అయిన హరితహారంతో నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చ తెలంగాణగా మార్చడం జరిగిందన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి ఐతేనే శ్రీరామరక్ష అని.. వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ చల్లా, ఎమ్మెల్యే విజయుడు

అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ చల్లా, ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ రూరల్,ఫిబ్రవరి17 (ఆంధ్రప్రభ) : ఐదో శక్తి పీఠమైన శ్రీ జోగుళాంబ అమ్మవారి మరియు బాలబ్రహ్మేశ్వర స్వామి వారిని దర్శనం చేసుకున్న ఆలయాలకు విచ్చేసిన ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డికి, ఎమ్మెల్యే విజయుడుకి ఆలయ అధికా రులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. శేష వస్త్రాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం ఆలయంలో భజన కార్యక్ర మంలో పాల్గొని భజన బృందాన్ని మెమెంటోతో సన్మానించారు. అలాగే అలంపూర్ పట్టణం లో శ్రీ వాసవి కన్యా కాపరమేశ్వరి ఆలయం ను సందర్శించడం జరిగింది. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కేటీఆర్ సభను విజయవంతం చేయాలి

వెంకట్రాజ్ (ఆంధ్రప్రభ) : నేడు రైతు దీక్ష కి మద్దతుగా బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాక ఆమనగల్ పట్టణంలో జరుగబోయే రైతు దీక్ష కు మద్దతుగా కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొంటున్న సందర్భంగా రైతు దీక్ష కార్యక్రమానికి పాల్గొని విజయవంతం చేయాలని మండల యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి కోరారు.

వాహనం అమ్మకం కొరకు

ASHOK_LEY - ALDOSTGD
TS31TA3316 - JNH027194P
MB1AA22E9NRJX4523 - YOM - 2022

మెసర్స్ కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ తో హైపాథికేషన్ క్రింద ఉన్న వాటిని "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే కండిషన్ మరియు అన్ని ఛార్జీలు సహా ఆర్‌టిఎ సంబంధిత వాటిని కొనుగోలుదారు చెల్లించవలసి ఉంటుంది పద్ధతిన" విక్రయించడం జరుగును. ఆసక్తిగల పార్టీలు దిగువ చిరునామా వద్ద 3 రోజులలోపు వారి కొటేషన్లు ఇవ్వవచ్చును.

కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్
జువెల్ పావని టవర్స్, 3వ అంతస్తు, 6-3-1109/1, సోమాజిగూడ, రాజ్‌భవన్ రోడ్, హైదరాబాద్-500082
సంప్రదించవలసిన వ్యక్తి: శ్రీ వెంకట సంజీవ్ కొప్పుల
మొబైల్ నెం: 98485 84523
ఇ-మెయిల్: venkata.koppula@kotak.com

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

మక్తల్, ఫిబ్రవరి 17 (ఆంధ్రప్రభ) : జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా అంబిక, ఎంఈఓగా అక్షయ, డీఈఓగా శివలీల, కలెక్టర్‌గా స్ఫూర్తి, ఎమ్మెల్యేగా జ్యోతి వ్యవహరించారు. వారితోపాటు ఉపాధ్యా యులుగా రాజేశ్వరి, గీత, రాగిణి, తిరుమలేశా, జ్యోతి, నవనీత, కె. సింధు, నందిని, రాణి, అంకిత, శ్రీవల్లి, బిందు, శైలజ,శ్రావణి, నీలవేణి, అశ్విని, రమ్య, నవిత, మానస, అమృత, లిఖిత, వైష్ణవి, వెన్నెల, నిష, సింధు, శ్రీజ, ఐశ్వర్య, శివాని, శ్రీవర్షిణి, సంగీత, నాగలక్ష్మి, వెన్నెల, భవాని, శృతి, రాజేశ్వరి, భాగ్యాలక్ష్మీ, అశ్విని, నవిత లు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ప్రతిభ కనపరిచి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిహెచ్ఎం నాగేశ్వరయ్య, ఉపాధ్యాయ పాల్గొన్నారు.

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం చేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 27 ఫిబ్రవరి, 2025న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

క్ర. సం.	శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లించవలసిన మొత్తం
1.	జూబ్లీహిల్స్	103942512012	ఎం.ఎస్.రెడ్డి	తండ్రి ఎం.క్రిష్ణా రెడ్డి	శేరిగూడ, పెద్దాయపల్లి, గుండేడ్ మహబూబ్‌నగర్, తెలంగాణ 509202	15/06/2024	1393938.61

వేలం తేది : 27 ఫిబ్రవరి 2025న మ॥03.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్